ChimataMusic.com

# తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు..

**చిత్రం: శ్రీవారికి ప్రేమలేఖ (1984)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: రమేష్ నాయుడు**

---

**పల్లవి:**

శ్రీమన్మహారాజ!! మార్తాండతేజా!! ప్రియానందభోజా!!

మీ శ్రీచరణాంభోజములకు..

ప్రేమతో నమస్కరించి..

మిము వరించి.. మీ గురించి..

ఎన్నో కలలుగన్న కన్నె బంగారూ..

భయముతో.. భక్తితో.. అనురక్తితో..

సాయంగల విన్నపములూ!!

సంధ్యా రాగం చంద్రహారతి పడుతున్న వేళ..

మసక చీకటి మధ్యమావతి పాడుతున్న వేళ..

ఓ శుభముహూర్తాన..

తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు..

కదిలాయి మదిలోన ఎన్నెన్నో కథలు.. ఎన్నెన్నో కథలు..

జో అచ్యుతానంద జోజో ముకుందా..

లాలి పరమానంద రామ గోవిందా.

జో జో..

నిదురపోని కనుపాపలకు జోల పాడలేక..

ఈల వేసి చంపుతున్న ఈడునాపలేకా..

ఇన్నాళ్ళకు రాస్తున్నా.. ఊహు.. హూహు.. ప్రేమలేఖ!!

తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు..

కదిలాయి మదిలోన ఎన్నెన్నో కథలు.. ఎన్నెన్నో కథలు..

## చరణం 1:

ఏ తల్లి కుమారులో తెలియదుగానీ..

ఎంతటి సుకుమారులో తెలుసు నాకు..

ఎంతటి మగధీరులో తెలియలేదుగానీ..

నా మనసును దోచిన చోరులు మీరు..

వలచి వచ్చిన వనితను చులకన చేయక..

తప్పులుంటె మన్నించి.. ఒప్పులుగా భావించి.. చప్పున బదులివ్వండీ!!

చప్పున బదులివ్వండి!!

తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు..

కదిలాయి మదిలోన ఎన్నెన్నో కథలు..ఎన్నెన్నో కథలు..

## చరణం 2:

తలలోన తురుముకున్న తుంటరి మల్లె..

తలపులలో ఎన్నెన్నో మంటలు రేపే..

సూర్యుడి చుట్టూ తిరిగే భూమికి మల్లే..
నా ఊర్పుల నిట్టూర్పుకు జాబిలి వాడే..

నీ జతనే కోరుకుని.. లతలాగా అల్లుకుని..
నాకు మీరు మనసిస్తే.. ఇచ్చినట్టు మాటిస్తే..
ఇప్పుడే బదులివ్వండీ!!
ఇప్పుడే బదులివ్వండి!!

తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు..
కదిలాయి మదిలోన ఎన్నెన్నో కథలు.. ఎన్నెన్నో కథలు..